అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

● జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్యే గాంధీ


జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్‌తో ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఎస్ఎన్‌డీపీవిభాగంలో జరుగుతున్న నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్‌ను కోరారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ఆయన్ను శుక్రవారం కలిశారు. నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చర్చిస్తానని, పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే గాంధీని కలిసిన కార్యవర్గం

హైదర్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్‌కి చెందిన శ్రీఅయ్యప్ప ట్విన్‌సిటీ చిప్పింగ్, గోవా యూనియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అసోసియేషన్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి సభ్యులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బైపోతు పాల్గుణరావు, అధ్యక్షులు సివకల జోగరావు, ప్రధాన కార్యదర్శి సిరిపురం ఖగేశ్వర్‌రావు, సభ్యులు చిన్నారపు రామకృష్ణ, భీమరావు, గణపతి, ఎల్లం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

మియాపూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రసాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ లక్ష్మీనగర్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ప్రసాద్, చీఫ్ కోఆర్డినేటర్ లీలాప్రసాద్ వెల్లడించారు. మెడికవర్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరంలో జనరల్, గుండె, క్యాన్సర్, గైనకాలజీ, పీడియాట్రిక్, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, ఈసీజీ, 2డి ఎకో, బీపీ, రక్త పరీక్షలు, క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు ఉచిత నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోడ్డుపై మరిచిన బంగారు ఆభరణం బ్యాగ్

● రెండు రోజుల తర్వాత ఫిర్యాదు..

● 3 గంటల్లోనే బాధితులకు అప్పగించిన పోలీసులు



బంగారు ఆభరణాన్ని బాధితులకు అప్పగిస్తున్న డీఐ రవి

హైదర్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై మరచిపోయిన పది తులాల బంగారు ఆభరణమున్న బ్యాగ్‌ను పోలీసులు క్షేమంగా బాధితులకు అప్పగించారు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కేపీహెచ్‌బీ డీఐ రవి తెలిపిన వివరాల ప్రకారం.. బాచుపల్లిలో నివాసం ఉండే ఐటీ ఉద్యోగి కె.సతీష్ తల్లిదండ్రులు ఈనెల 19న బంధువుల వివాహానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కేపీహెచ్‌బీ కాలనీ బస్టాప్ వద్ద ఆగారు. వారి వెంట తెచ్చుకున్న బ్యాగ్‌లలో ఒక బ్యాగ్‌ను అక్కడే మరిచి వెళ్లారు. ఆ తర్వాత బంగారం నగ ఉన్న బ్యాగ్ బస్టాప్‌లోనే మరిచినట్లు గుర్తించి 21వ తేదీన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బ్యాగ్‌లో 10తులాల బంగారు ఆభరణముందని పేర్కొనడంతో వెంటనే స్పందించిన పోలీసులు రంగంలోకి దిగారు. బ్యాగ్ తీసుకువెళ్లిన వ్యక్తిని గుర్తించి, అతని నుంచి బ్యాగ్‌తో పాటుగా 10తులాల బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించిన పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

నిధుల మంజూరులో జాప్యమేల..?

● కూకట్‌పల్లిలో పెరుగుతున్న సమస్యలు

● నిధులు మంజూరుచేయాలని జోనల్ కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్యే మాధవరం

● బీఆర్ఎస్ హయాంలో మంజూరైనా నేటికీ ప్రారంభానికి నోచని పనులు


జడ్సీ అపూర్వచౌహాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని 9 డివిజన్లలో రోజురోజుకూ సమస్యలు పెరిగిపోతున్నాయని, జోనల్‌కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయించాలని జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులకు బీఆర్ఎస్ హయాంలోనే నిధులు మంజూరయ్యాయని, అయినా నేటికి ఆయా పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 9 డివిజన్లు ఉన్న కూకట్‌పల్లికి తక్కువ మొత్తంలో నిధులు కేటాయిస్తూ ఇతర నియోజకవర్గాలకు ఎక్కువ కేటాయించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదన్నారు. అధికారులు స్పందించి వీలైనంత త్వరగా నిధులు కేటాయించాలని, అత్యవసరమున్న చోట వెంటనే పనులు చేపట్టాలన్నారు. జోనల్ కమిషనర్ స్పందించి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబియా, మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత..

బాలానగర్ డివిజన్‌కు చెందిన వీరుడు దివ్యశ్రీ సీఎం రిలీఫ్‌ఫండ్ (ఎల్ఓసీ) రూ. 2లక్షలు, షేక్ అయాన్‌కు రూ.1.50 లక్షలు, బేగంపేటకు చెందిన సత్యవతికి చెందిన రూ.2లక్షల చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లబ్ధిదారులకు అందజేశారు.

సీసీరోడ్లు. నీటికాల్వలను వెంటనే పూర్తి చేయాలి


మూసాపేటలో నెలకున్న సమస్యలను అధికారులకు వివరిస్తున్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మూసాపేటలో పలుబస్తీలలో సీసీ రోడ్ల నిర్మాణం, నీటి కాల్వల ఏర్పాటు వెంటనే పూర్తిచేయాలని స్థానిక కార్పొరేటర్ మహేందర్ జీహెచ్‌ఎంసీ అధికారులను కోరారు. శుక్రవారం జీహెచ్‌ఎంసీ అధికారులు ఈఈ రమేశ్, డీఈ స్రవంతిలకు మూసాపేటలో నెలకున్న సమస్యలను ఆయన వివరించారు. యాదవబస్తీ, గూడ్స్‌షెడ్ రోడ్డు, మోతీనగర్, అంబేడ్కర్ నగర్‌లలో సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టాలన్నారు. బబ్బూగూడా భరత్‌నగర్‌లలో వరదనీటి కాల్వలు, అలాగే రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్‌తో డివిజన్‌లో తీవ్ర సమస్యలు వస్తున్నాయని వాటికి అనుగుణంగా రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు తిరుపతి, రవిగౌడ్, ప్రశాంత్‌రెడ్డి, కృష్ణాయాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

119వ డివిజన్‌లో ఇంటింటికీ నల్లానీరు అందిస్తాం


పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

కూకట్‌పల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికి నల్లానీరు అందేలా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ అన్నారు. శుక్రవారం 119వ డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట, ముస్లిం బస్తీ అబ్రార్‌నగర్‌లో మంచినీటి పైప్‌లైన్ పనులను కాలనీవాసులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, వాటర్‌వర్క్స్ సూపర్‌వైజర్ జాఫర్, గిరిప్రకాశ్, జీహెచ్‌ఎంసీ శానిటేషన్ సిబ్బంది రాజు, స్థానికులు ఉస్మాన్, సర్వర్, బాబా, అజీమ్,అబ్దుల్ పాల్గొన్నారు.

పరామర్శ..

ఓల్డ్ బోయినపల్లిలోని బీఆర్ఎస్ నాయకుడు హైమద్ తండ్రి మృతిచెందడంతో కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

లులు మాల్‌లో సీ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): లులు మాల్ హైపర్ మార్కెట్‌లో శుక్రవారం సీ ఫుడ్ ఫెస్టివల్‌ను లులు డైరెక్టర్ జయకుమార్ గంగాధరన్ ప్రారంభించారు. ఈనెల 30వ తేదీ వరకు 60కి పైగా రకాల ఉత్పత్తులను నగర వాసులకు అందుబాటులో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో మాల్ రీజనల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.


సీ ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న జయకుమార్ గంగాధరన్

● డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన బండి రమేష్


జేఎన్‌టీయూకు వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ కలిశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను డిప్యూటీ సీఎంకు పరిచయం చేశారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి).

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో కొత్త విద్యుత్ తీగలు వేస్తున్నందున శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ రాకేష్‌గౌడ్ తెలిపారు. పర్వత్‌నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని పర్వతనగర్ ప్రభుత్వ ఆస్పత్రి, పాఠశాల, జనప్రియనగర్, పర్వత్‌నగర్ కమ్యూనిటీహాల్ ప్రాంతాల్లో ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. 11కేవీ హ్యాం డాయ్ ఓహెచ్ ఫీడర్ పరిధిలోని ఖైతలాపూర్ ఫ్లై-ఓవర్, ఎస్‌బీఐ బ్యాంక్ కాలనీ, ఆర్ఆర్ఆర్ బార్ అండ్ రెస్టారెంట్, చందా నాయక్ తండా ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి


నాగమ్మకాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ మహంకాళినగర్ పరిధిలోని నాగమ్మ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నాగమ్మకాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాగునీటి కోసం మంజీరా పైపులైను నిర్మించే విషయాన్ని ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, నరసింహులు, ప్రకాశ్, సాయిలు, మన్యం, ప్రేమ్, మదన్, నారాయణ, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన


సీసీరోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని రామ్‌నరేష్‌నగర్ కాలనీ రోడ్డు నంబర్ 12లో రూ.50లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మదీనాగూడ 11 కేవీ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రశాంత్‌నగర్, స్టాలిన్‌నగర్, న్యూ ప్రశాంత్‌నగర్, రాఘవేంద్ర మిర్రా అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

గచ్చిబౌలి నుంచి చేవెళ్లకు బస్ సర్వీస్ ప్రారంభం



గచ్చిబౌలి నుంచి చేవెళ్ల వరకు కొత్తగా ప్రారంభించిన బస్

చేవెళ్ల, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి నుంచి చేవెళ్ల వరకు నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్ సర్వీస్ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని మెహిదీపట్నం డీఎం బవికే మూర్తి సూచించారు. ఈ మేరకు శుక్రవారం గచ్చిబౌలి నుంచి చేవెళ్ల వరకు ఆర్టీసీ బస్ సర్వీస్‌ను అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూట్ నంబర్ 593/316 మెట్రో బస్సు చేవెళ్ల, మొహినాబాద్, అప్పా జంక్షన్, నార్సింగి జంక్షన్ ద్వారా ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్డులో నేరుగా గచ్చిబౌలి వరకు వెళ్తుందన్నారు. చేవెళ్ల నుంచి ఉదయం 7:45 నిమిషాలకు, సాయంత్రం 4:05 నిమిషాలకు బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. అలాగే గచ్చిబౌలి నుంచి ఉదయం 9:05 నిమిషాలకు, సాయంత్రం 5:25 నిమిషాలకు బస్సు ఉంటుందన్నారు. ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉంటే ట్రిప్పుల సంఖ్య పెంచుతామన్నారు.

వెలగని వీధి దీపాలు.. ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మియాపూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీలు, ప్రధాన రోడ్లపై వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఇళ్ల నుంచి బయటకు రావాలంటే స్థానికులు జంకుతున్నారు. మయూరీనగర్ నుంచి గోకరాజు రంగరాజు కాలేజ్ రోడ్డు, అక్కడి నుంచి నిజాంపేట వెళ్లే రోడ్డులో, ప్రశాంత్ నగర్ రోడ్డు, మక్తా చేరువుకట్ట రోడ్డు, మియాపూర్ హైవేపై విద్యుత్ దీపాలు వెలగడం లేదు. అసలే గుంతల రోడ్లు ఉన్నాయని, వెలుతురు లేకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు చీకటిగా ఉన్న ప్రాంతాల్లో మందుబాబులు తిష్ట వేస్తున్నారని, ఖాళీ మద్యం బాటిళ్లను రోడ్లపైకి విసురుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

హైదర్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ మహంకాళి నగర్ పరిధిలోని నాగమ్మ కాలనీలో తాగునీటి సమస్య ఉందని కాలనీ వాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన శుక్రవారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమస్యను ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లి మంజీరా పైపులైను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, నరసింహులు, ప్రకాశ్, సాయిలు, మన్యం, ప్రేమ్, మదన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఎస్ఎన్‌డీపీ విభాగంలో జరుగుతున్న నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్‌ను కోరారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ఆయన్ను శుక్రవారం కలిశారు. నియోజకవర్గంలోని సమస్యలు, అభివృద్ధి పనుల గురించి చర్చించారు. నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చర్చిస్తానని, పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.



జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్‌తో ఎమ్మెల్యే గాంధీ

ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గం..

హైదర్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని అయ్యప్ప ట్విన్ సిటీ చిప్పింగ్, గోవా యూనియన్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సభ్యులకు శుభాకాంక్షలు చెప్పి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎల్లం నాయుడు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నగల బ్యాగ్ తిరిగి అప్పగింత

హైదర్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): బంగారు నగలు ఉన్న బ్యాగ్‌ను రోడ్డుపై మరిచిపోయిన రెండు రోజుల తర్వాత ఫిర్యాదు చేయగా మూడు గంటల్లోనే బాధితులకు అప్పగించిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కేపీహెచ్‌బీ కాలనీ డీఐ రవి తెలిపిన వివరాల ప్రకారం.. బాచుపల్లిలో నివసించే ఐటీ ఉద్యోగి కె.సతీష్ తల్లిదండ్రులు ఈ నెల 19న బంధువుల వివాహ వేడుకకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో కేపీహెచ్‌బీ కాలనీ బస్టాప్ వద్ద ఆగారు. వారి వెంట తెచ్చుకున్న బ్యాగ్‌లలో ఒకదానిని అక్కడే మర్చిపోయి వెళ్లారు. ఇంటికి వెళ్లిన తర్వాత చూడగా బ్యాగ్ కనిపించలేదు. బ్యాగ్‌లో 10 తులాల బంగారం ఉందంటూ ఈ నెల 21న పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు బ్యాగ్ తీసుకువెళ్లిన వ్యక్తిని గుర్తించారు. బ్యాగ్‌తో పాటు నగలను స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించిన పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



బంగారు నగలను బాధితులకు అప్పగిస్తున్న డీఐ రవి

కార్యాలయాల్లో కనిపించరు.. ఫోన్ చేస్తే స్పందించరు

- ప్రజలకు అందుబాటులో ఉండని అధికారులు
- ఆఫీసుల చుట్టూ తిరిగినా పనులు కావడం లేదంటూ ప్రజల ఆవేదన

మియాపూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు వాపోతున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వెళ్తే అధికారుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందని, చాలా సందర్భాల్లో పనుల కోసం రోజుల తరబడి తిరగాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం కోసం ఫోన్ చేసినా స్పందించడం లేదని చెబుతున్నారు. ప్రధానంగా శేరిలింగంపల్లి ఎమ్మార్వో ఎప్పుడు చూసినా కోర్టు కేసులు, కలెక్టర్‌తో సమావేశాలకే పరిమితం అవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు కింది స్థాయి సిబ్బంది ఫీల్డ్ వర్క్ అంటూ సమయపాలన పాటించడం లేదని పలువురు చెబుతున్నారు. ముఖ్యంగా సర్వేలు, సర్టిఫికెట్ల జారీ విషయంలో తీవ్ర జాప్యం జరుగుతుందంటున్నారు. అలాగే శేరిలింగంపల్లి టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు సైతం అందుబాటులో ఉండరని, ఫైళ్లు సకాలంలో వెరిఫై చేయరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాల యజమానులకు నోటీసులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మియాపూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలపై అలసత్వం పేరుతో ఆంధ్రజ్యోతిలో గురువారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మియాపూర్, చందానగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాల యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి తెలిపారు. ప్రధానంగా మియాపూర్ టీకే ఎన్‌క్లేవ్, రెడ్డి కాలనీ, మాతృశ్రీ నగర్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల యజమానులకు నోటీసులు ఇస్తున్నట్లు చెప్పారు. నోటీసులు అందుకున్న నిర్మాణదారులు తమకు ఇచ్చిన గడువు లోపు వివరణ ఇవ్వాలని ఆదేశించారు. వారి వివరణ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

మియాపూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రసాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ లక్ష్మీనగర్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ప్రసాద్, చీఫ్ కోఆర్డినేటర్ లీలాప్రసాద్ వెల్లడించారు. మెడికవర్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరంలో జనరల్, గుండె, క్యాన్సర్, గైనకాలజీ, పీడియాట్రిక్, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, ఈసీజీ, 2డి ఎకో, బీపీ, రక్త పరీక్షలు, క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు ఉచిత నిర్వహిస్తారని, స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

సీసీ రోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన రామ్‌నరేష్‌నగర్ కాలనీ రోడ్డు నంబర్ 12లో రూ.50లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

కూకట్‌పల్లి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని 9 డివిజన్లలో రోజురోజుకూ సమస్యలు పెరిగిపోతున్నాయని, జోనల్ కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరయ్యేలా చూడాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ మేరకు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌కు ఆయన శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి పనులకు బీఆర్ఎస్ హయాంలోనే నిధులు మంజూరయ్యాయని, అయినా నేటికీ పనులు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 9 డివిజన్లు ఉన్న కూకట్‌పల్లికి తక్కువ మొత్తంలో నిధులు కేటాయిస్తూ ఇతర నియోజకవర్గాలకు ఎక్కువ కేటాయించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదన్నారు.

పరామర్శ



ప్రతాప్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన రంజిత్‌రెడ్డి

చందానగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సంఘ సేవకుడు మూగల ప్రతాప్‌రెడ్డి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి పరామర్శించారు. శుక్రవారం వారి ఇంటికి వెళ్లిన ఆయన ప్రతాప్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సామాజిక సేవలను గుర్తు చేసుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గాజులరామారం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : గాజుల రామారం విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలో 11 కేవీ ఫీడర్ పరిధిలో కరెంట్ తీగల మరమ్మతు పనుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని ఏఈ చైతన్య భార్గవ్ తెలిపారు. చంద్రగిరినగర్ చౌరస్తా, దర్గా లేన్, పీపీ నగర్ మసీద్ లేన్, భవానీనగర్, చిత్తారమ్మ దేవినగర్, భారత్ ఫంక్షన్ హాల్ లేన్ మల్లారెడ్డినగర్ ఫేజ్-2, చంద్రగిరినగర్ బాలాజీ స్కూల్ లేన్ జయశంకర్‌నగర్‌ల్లో విద్యుత్ ఉండదని ఏఈ పేర్కొన్నారు.

ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన అధికారులు

నిజాంపేట, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి -మియాపూర్ రోడ్డులో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను హెచ్ఎండీఏ ఏఈ రమేష్ బాబు, ఆర్ఎంపీ ఏఈ ఆశిష్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. అదే విధంగా అక్కడ ఏర్పాటు చేసిన యూటర్న్‌లను కూడా పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణం వల్ల నెలకొన్న ట్రాఫిక్ సమస్యను మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని చర్యలను తీసుకోవాలని హెచ్ఎండీఏ అధికారులు సీఐను కోరారు.

రోడ్డుపై చెత్త వేసిన వ్యక్తితోనే తీయించారు!

గాజులరామారం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై చెత్త వేసిన వారిని జీహెచ్ఎంసీ అధికారులు గుర్తించి జరిమానా విధిస్తున్న విషయం తెలిసిందే. అయితే, గాజులరామారం డివిజన్ మల్లారెడ్డినగర్‌లోని 60 ఫీట్ల రోడ్డుపై పక్కనే ఉన్న కాలనీ నుంచి ఓ వ్యక్తి ప్రతిరోజూ చెత్తను తీసుకొచ్చి పడేస్తున్నాడు.. కొన్ని రోజులుగా రోడ్డుపై చెత్త వేసే వారిని గుర్తించే పనిలో నిమగ్నమై ఉన్న జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం ఉదయం 6 గంటలకు సదరు వ్యక్తి రోడ్డుపై చెత్త వేస్తుండగా పట్టుకున్నారు. రోడ్డుపై వేసిన చెత్తను అతడితోనే తొలగింపజేసి, వెయ్యి రూపాయల జరిమానా విధించారు. అనంతరం కాలనీవాసులకు 'మన కాలనీ, మన శుభ్రత' అనే అంశంపై అవగాహన కల్పించారు.

కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

దుండిగల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్, గండిమైసమ్మ మండలంలోని మల్లంపేటలోని సర్వే నెంబరు171/1లోని రెండు ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి, ఇతరులకు విక్రయించిన కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన దుండిగల్ తహసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. బాచుపల్లి వైపు నుంచి కూడా ఇదే భూమి 22 ఎకరాలు ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను కూల్చి వేసి, ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని తహసీల్దార్‌ను వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో అమలేశ్వరి, అరుణ్‌రావు, పాండు, ఈశ్వర్‌రెడ్డి ఉన్నారు.



కార్మికులకు చీరలు అందజేసిన లక్ష్మీనాథ్

పారిశుధ్య కార్మికులకు చీరలు అందజేత

పేట్‌బషీరాబాద్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లో పారిశుధ్య కార్మికులకు స్వామి వివేకా నందా యువజన సంఘం అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్ చీరలు పంపిణీ చేశారు. తాము నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగానే కార్మికులకు చీరలు అందజేశామన్నారు. కార్యక్రమంలో గాంధీనగర్ సీనియర్ నాయకులు రాఘవులు, ఎల్లయ్య, శ్రీనివాస్, తిమ్మయ్య, నవీన్, దత్తు పాల్గొన్నారు.

ప్రమాదకరమైనా రోడ్డు దాటాల్సిందే!

- చింతల్ ప్రధాన రహదారిలో పరిస్థితి ఇదీ
- సిగ్నల్స్ ఉన్నా ఇష్టానుసారంగా దూసుకుపోతున్న వాహనదారులు
- ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు
- గణేష్‌నగర్, చింతల్ బస్టాండ్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని విజ్ఞప్తి

కుత్బుల్లాపూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): చింతల్ ప్రధాన రహదారిలో రోడ్డు దాటేందుకు పాదచారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా రోడ్డును విస్తరించకపోవడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో పాదచారులు రోడ్డుపై నడిచి వెళ్లేందుకు, రోడ్డును దాటి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు దాటే సమయంలో ఒక్కోసారి వాహనాలు ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు.

- ప్రజలు రోడ్డు దాటేందుకు వీలుగా గణేష్‌నగర్‌లోను, చింతల్ బస్టాండ్ ప్రాంతంలోను, మాంగళ్య షాపింగ్ మాల్ వద్ద సిగ్నల్స్ ఏర్పాట్లు చేశారు. బాలానగర్ వైపు నుంచి వచ్చే ప్రయాణికులు సాయినగర్, చింతల్ బస్టాండ్‌ల్లో దిగి రోడ్డుకు అవతల వైపు ఉన్న గణేష్‌నగర్, ద్వారకానగర్, పద్మానగర్ ఫేజ్-2, వాజ్‌పేయినగర్, కల్పన సొసైటీ, చెరుకుపల్లికాలనీ, అంబేడ్కర్‌నగర్, వెంకటేశ్వరనగర్, కాకతీయనగర్‌కు రోడ్డు దాటి వెళ్తారు.
- అదే విధంగా నర్సాపూర్, జీడిమెట్ల పారిశ్రామికవాడ నుంచి బస్సుల్లో వచ్చిన వారు చింతల్, గణేష్‌నగర్ బస్టాండ్‌లో దిగి రోడ్డుకు అటు వైపు ఉన్న చంద్రానగర్, భగత్‌సింగ్‌నగర్, సాయినగర్, దుర్గయ్యనగర్, సాయినగర్, రంగానగర్ తదితర ప్రాంతాలకు వెళ్తారు. ప్రతి రోజూ లక్ష మందికి పైగా బస్సులు దిగి నడుచుకుంటూ రోడ్డు దాటుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా ఉదయం 7.30 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పాదచారులు రోడ్డు దాటుతుంటారు.
- సిగ్నళ్లు ఉన్నప్పటికీ వాహనదారులు నిబంధనలు పాటించకుండా దూసుకు వస్తుండటంతో పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో చింతల్, గణేస్‌నగర్ బస్టాండ్‌ల వద్ద రోడ్డు దాటుతుండగా వాహనాలు ఢీకొని పలువురు తీవ్రగాయాలకు గురి కాగా, చింతల్ బస్టాండ్ వద్ద ఒకరు మృతి చెందారని స్థానికులు చెప్తున్నారు.



గణేష్‌నగర్ వద్ద రాత్రిపూట పాదచారులు రోడ్డు దాటుతుండగా దూసుకొస్తున్న వాహనాలు



రాత్రి 7 గంటలకు ఎవరూ లేక వెలవెలబోతున్న ఐడీపీఎల్‌లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జి

- గణేష్‌నగర్, చింతల్ బస్టాండ్‌ల్లో సిగ్నళ్లకు బదులుగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబీ)లు నిర్మిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.
- ఐడీపీఎల్ చౌరస్తా నుంచి బాలానగర్ వైపు వెళ్లే రోడ్డులో సుమారు రూ.50 లక్షలు ఖర్చు చేసి అధికారులు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించారని, అక్కడ బ్రిడ్జి ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని స్థానికులు పేర్కొంటున్నారు. దీనికి బదులుగా చింతల్, గణేష్‌నగర్‌ల్లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలను నిర్మించి జనం ప్రమాదాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని పాదచారులు కోరుతున్నారు.



కొంపల్లి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, నాయకులు

'పర్మనెంట్ ఉద్యోగులుగా పరిగణించాలి'

పేట్‌బషీరాబాద్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్లు, ఎలక్ట్రీషియన్లు, అటెండర్లు, స్వీపర్లు, బిల్ కలెక్టర్లను పర్మనెంట్ ఉద్యోగులుగా పరిగణించి జీతాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డిని కొంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, మున్సిపల్ కార్మిక యూనియన్ నాయకులు ఎస్‌కే జబ్బర్, ఆర్. సత్యతో పాటు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్లు మహేష్, రమేష్, ఉదయ్, కమలాకర్, సీతారామరాజు, మున్సిపల్ కార్మికుల మాట్లాడుతూ, కొంపల్లి గ్రామ పంచాయతీగా ఉన్నప్పటి నుంచీ తాము సేవలను అందిస్తున్నామన్నారు. 2019 నుంచి జీత భత్యాల చెల్లింపు, క్రమబద్ధీకరణకు సంబంధించి తాము ఇబ్బందులు పడుతున్నామని, హైకోర్టు ఉత్తర్వుల మేరకు తమను పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించి జీతం చెల్లించాలని కోరారు.



సూరారం పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న డీసీపీ కోటిరెడ్డి

ప్రాధాన్యమున్న కేసులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి

గాజులరామారం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): సూరారం పోలీస్ స్టేషన్‌ను మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ శంకర్‌రెడ్డితో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఘటనలను, నమోదవుతున్న కేసులతో పాటు పాత కేసులు వివరాలను సీఐ సుధీర్‌కృష్ణను అడిగి తెలుసుకున్నారు. కేసుల పురోగతిని సమీక్షించారు. పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదుదారులు వచ్చినప్పుడు కేసు ప్రాధాన్యతను బట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆయన సూచించారు. అనంతరం సీఐతో కలిసి పోలీసు స్టేషన్ ఆవరణలో డీసీపీ కోటిరెడ్డి మొక్కను నాటారు. ఎస్ఐలు, స్టేషన్‌సిబ్బంది పాల్గొన్నారు.



పేట్‌బషీరాబాద్‌లోని సర్వీస్ రోడ్డుపై కాలువను తలపిస్తున్న మురుగు

సర్వీస్ రోడ్డుపై మురుగు మడుగు

- రాకపోకలకు జనం అవస్థలు
- పట్టించుకోని అధికారులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): హోటల్ నిర్వాహకుల నిర్వాకం, అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. డ్రైనేజీ నీరు పొంగి పేట్‌బషీరాబాద్‌లోని సర్వీస్ రోడ్డులో నిలిచి నిత్యం మడుగును తలపిస్తోంది. దీంతో ఆ మార్గంలో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో నిర్మించిన పెద్ద పెద్ద భవనాల్లో కొందరు హోటళ్లను నిర్వహిస్తున్నారు. ఓ హోటల్ డ్రైనేజీ పైపులను పేట్‌బషీరాబాద్ బస్తీలోని డ్రైనేజీ పైప్‌లైన్‌లోకి కలిపారు. ఆ పైపుల నుంచి భారీగా వ్యర్థాలతో మురుగునీరు బస్తీ డ్రైనేజీ పైప్‌లైన్‌లోకి చేరుతోంది. అయితే, పైప్‌లైన్ సామర్థం తక్కువగా ఉండటంతో మురుగునీరు సాఫీగా ముందుకు వెళ్లే పరిస్థితి లేక మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు బయటకు పొంగి అటు పేట్‌బషీరాబాద్ బస్తీలోకి, ఇటు సర్వీస్ రోడ్డులోకి చేరుతోందని స్థానికులు చెప్తున్నారు. మురుగు నీటిని బస్తీ డ్రైనేజీ పైప్‌లైన్‌లోకి వదులుతున్న సదరు హోటల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.